విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము

పత్రికా ప్రకటన తేది : 27.03.2018.

# హెల్మెట్ లేకపోవడం వలన రోడ్డు ప్రమాదంలో తలకు గాయమైన మెడికల్ విధ్యార్థి

గత కొద్ది రోజులుగా విజయవాడ నగరం నందు హెల్మెట్‌ను ధరించుట వలన రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు తమ ప్రాణాలు రక్షించు కోవచ్చునని అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వలన వాహనచోదకులు వారి గమ్య స్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని అదేవిధంగా హెల్మెట్‌పై నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్‌లు ప్రజల రక్షణ కోసమేనని, హెల్మెట్ లేకుండా వాహనాలను నడుపుతున్న వారిని ఆపి హెల్మెట్ ధరించాలి అని హెల్మెట్ యొక్క ఆవశ్యకతను తెలియజేయడం జరుగుతున్నది.

ఈ క్రమంలో విజయవాడ నగరం నందు ఏదో ఒక ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు గురించి విశ్లేషిస్తే ఎక్కువ మంది తలకు గాయమై మృతి చెందడం జరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు, విజయవాడ నగరమందు సురక్షిత మరియు ప్రమాద రహిత ప్రయాణం అదే విధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు నగర పోలీస్ శాఖ పలు చర్యలు తీసుకుని వాటిని అమలు చేయడం జరుగుతోంది.

ది.26.03.2018వ తేది విజయవాడ, సిద్ధార్థ మెడికల్ కళాశాలలో మెడిసెన్ రెండవ సవత్సరం చదువుచున్న నాగిరెడ్డి దీక్షితా రెడ్డి(22) అను విధ్యార్థి అర్థరాత్రి సుమారు 12.30 గంటలకు ఇందిరాగాంధి మునిసిఫల్ స్టేడియం సమీపంలోని ఫుడ్ కోర్టులో టిఫిన్ చేసి తనకున్న యాక్టీవా మోటారు సైకిల్‌పైవెళ్ళు చుండగా శిఖామణీ సెంటర్ వద్దకు వచ్చు సరికి విశాలాంధ్ర వైపునుండి బందరు రోడ్డువైపు వస్తున్న గ్యాస్ బండలలోడు కలిగిన లారి యాక్టివాపై ప్రమాణం చేస్తున్న దీక్షితాను గ్రుద్దగా క్రిందపడిపోవడం జరిగింది. ఈ క్రమంలో దీక్షితకు తలకు గాయం అవ్వడం వలన వెంటనే 108లో గవర్నమెంట్ హాస్పటల్‌కు తరలించి చికిత్స చేయడం జరిగింది.

ఈ సందర్భంగా విజయవాడ లా & ఆర్డర్ 1 డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ గారు, మాట్లాడుతూ... హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించి ఉంటే దీక్షితా రోడ్డు ప్రమాదం భారిన పడకుండా ఉండేవారని అన్నారు. ప్రజలందరు హెల్మెట్ దరించి ట్రాఫిక్ నిబందనల పాటిస్తే తమ గమ్మస్తానాలకు సురక్షితంగా చేరుకోవచ్చాన్నారు.

-- xx --